# ప్రమాదావశాత్తూ యువకుడి మృతి

**సిర్గాపూర్, జూలై 8, ప్రభాతవార్త:** ఇంటి నుంచి ఇదిగో వస్తానని వెళ్లిన యువకుడు వాగులో శవమై తేలిన సంఘటన మండలంలోని అంతర్గామ గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. సిర్గాపూర్ ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 7వ తారీఖు గ్రామానికి చెందిన తొంటొల్ల సుభాష్ (30) ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరాలేదన్నారు. సుభాష్ గురించి వెతికినా జాగకానరాలేదన్నారు. సోమవారం తొంటొల్ల సుభాష్ తండ్రి తొంటొల్ల రాములు, సోదరుడు జైపాల్లు సుభాష్ గురించి వెతుకులాడుండగా గ్రామ శివారులోని తుండట మడుగు వాగులో సుభాష్ శవమై కానవచ్చాడన్నారు. సుభాష్ మెడలో కరెంటు వైరు ఉండటంతో విద్యుత్‌షాక్ తగిలి మృతి చెందిఉండవచ్చని మృతుడి తండ్రి తొంటొల్ల రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం..

## గజ్వేల్‌కు చెందిన పైలెట్ శ్రీకరణ్‌రెడ్డి మృతి

**గజ్వేల్, జూలై 8 (ప్రభాతవార్త):** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో గజ్వేల్‌వాసి మృతిచెందాడు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్ పట్టణానికి చెందిన గంగుమల్ల శ్రీనివాస్‌రెడ్డి(రఘు) హైదరాబాద్‌లోని నేరెడ్‌మెట్‌లో నివాసం ఉంటున్నారు. అతడి కుమారుడు శ్రీకరణ్‌రెడ్డి బ్యాంకాక్‌లో పైలెట్‌గా శిక్షణ పొందుతుండగా వారం రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చాడు. యాదగిరిగుట్టకు వెళ్లి వస్తానని సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు ఇంటి నుండి కారులో బయల్దేరగా మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో శ్రీకరణ్‌రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనతో గజ్వేల్ పట్టణంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గజ్వేల్ నుండి భవిష్యత్తులో మంచి పైలెట్‌గా ఎదుగుతాడనుకుంటే అంతలోనే ప్రమాద రూపంలో శ్రీకరణ్‌రెడ్డి మృతిచెందడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి బావమరిది కుమారుడు శ్రీకరణ్‌రెడ్డి మృతిచెందడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున పరామర్శించారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

### ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్‌అర్య, వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మిర్జాపల్లిలో రైళ్లు ఆపాలి



ఎంపీ రఘునందన్‌రావును కలిసిన నార్సింగ్, మిర్జాపల్లి వాసులు

**చిన్నశంకరంపేట, జూలై 8, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల పరిధిలోని మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో అజంతా, రాయలసీమ, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నిలపాలని, నార్సింగ్, చిన్నశంకరంపేట మండల ప్రజలు సోమవారం మెదక్ ఎంపీ రఘునందర్‌రావును భాగ్యనరగంలో కలిసి వినపతి పత్రం ఇచ్చారు. గతంలో అజంతా రైలు మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆగేదని, ప్రస్తుతం వడియారం రైల్వే స్టేషన్‌లో ఆగుతుందని వారు తెలిపారు. రాయలసీమ, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, మీర్జాపల్లి, వడియారంలో ఆగకపోవడం 30 కిలోమిటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి వరకు వెళ్లి రైలు ఎక్కాల్సి వస్తుందని అన్నారు. కామాఎడ్డిలో రైలు ఎక్కినప్పటికి ఆ రైలు మిర్జాపల్లి మీదుగానే వెళ్తుంది. ప్రయాణ భారం పెరుగుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రధానంగా ఇక్కడ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఉండటంతో తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక నుండి రోగులు చికిత్స కోసం వస్తుంటారు. మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆ మూడు రైళ్లు కనుక ఆగితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని, 44వ జాతీయ రహదారికి చేరడానికి అనుకూలమైంది. గతంలో కూడ దక్షిణ మధ్య రైల్వే అధికారులకు వినతి పత్రం అందించామని, కొత్తగా ఎంపికైన ఎంపీ రఘునందన్ రావు చొరవ తీసుకొని ఆ మూడు రైళ్లు మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆగేలా చర్యలు తీసుకోవాలని, రెండు మండలాల ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

## వేలంపాటను వాయిదా వేసిన ఆలయ అధికారులు

**కొమురవెల్లి, జూలై 8, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం సీల్ టెండర్‌కు బహిరంగ వేలం అలయ ఈవో బాలాజీ, ప్రత్యేక అధికారి శివరాజ్ నిర్వహించారు. ఏడు రకాల టెండర్లకు పాదరక్షలు, లగేజ్ కౌంటర్లు భద్రపరచుకునే వేలం పాటలు రూ.14 లక్షల 90 వేలకు నవీన్ దక్కించుకున్నారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరి ముక్కలు పోగు, మొక్కుబడి వస్త్రములు పోగు చేసుకొనే లైసెన్స్‌లు వాయిదా పడ్డాయి. స్వామి వారి అలయంలో ఓడి బియ్యం, పసువు వస్త్రములు, తలనీలాలు, ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయలు, సులబ్ కాంప్లెక్స్ వాయిదా పడ్డాయి. వేలంలో అలయ అధికారులు గంగ శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, మధుకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సరైన పత్రాలుంటేనే స్థలాన్ని కొనుగోలు చేశాం

**అక్రమంగా తమ పై కేసులు పెడుతున్నారు**

**నర్సాపూర్, జూలై 8, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని చౌరస్తా వద్దగల 605 గజాల స్థలాన్ని మణికొండ రామారావు వద్ద అన్ని స్థలం పత్రాలుండటం వల్ల కొనుగోలు చేశామని అయినా తమపై అక్రమంగా కేసులు పెట్టడం జరగిందని గోద రాజెందర్, బుచ్చెష్‌యాదవ్, ఓంకార్ తెలిపారు. సోమవారం నర్సాపూర్‌లో వారు మాట్లాడుతూ లక్ష్మణ్‌రావు అనే వ్యక్తి మణికొండ రామారావుకు 2013 లో చౌరస్తాలో గల 605 గజాల స్థలాన్ని విక్రయించాడని తెలిపారు. అనంతరం మణికొండ రామారావు వద్ద మేము కొనుగోలుచేశామని వారు తెలిపారు. ఈమేరకు మణికొండ రామారావు వద్ద అన్ని డాక్యుమెంట్‌లు సరిగా ఉండటం వల్ల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం భూముల ధరలు అధికమైనందున ఆ సదరు వ్యకి పోలీస్ ఉన్నాతాదికారుల, రాజకీయ నాయకుల పరిచయాలతో మాపై తప్పుడు కేసులు నమోదు చేయించాడని వారూ ఆరోపించారు. ఏమైనా లావాదేవిలు ఉంటే లక్ష్మణ రావు రామారావు ఇద్దరు చూసుకోవాలే గాని మా పై కేసులు నమోదు చయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పోలీసులు అత్యుత్సాహం చూపుతూ తమ పై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఒక వేళ మేము ఎన్నారై స్థలాన్ని అక్రమంగా కాజేసినట్లు నిరూపిస్తె తాము దేనికైనా సిద్దంగా ఉన్నామని వారన్నారు. తాము పరువుగా ఉండేవాళ్లమని మాపై అక్రమ కేసులు పెట్టించి మా పరువు తీశారని అట్టి వారిపై తాము పరువు నష్టం కేసు నమోదు చేస్తామని గోద రాజెందర్, బుచ్చెష్‌యాదవ్, ఓంకార్‌లు తెలిపారు



మాట్లాడుతున్న గోద రాజేందర్, బుచ్చెష్‌యాదవ్, ఓంకార్

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలి

**సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** చదువు వయస్సుతో పని లేకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై పోస్టర్ అవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారై నూతన అవిష్కరణకు జిల్లా వేదికకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ అధకారులు, పాఠశాలలతోపాటు గ్రామాల్లో ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందన్నారు. అగసుట 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందన్నారు. గ్రామీణుల, విద్యార్థుల, వ్యవసాయ రంగం, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఆవిష్కరణలు ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రదర్శనకుగల రెండు నిమిషాల వీడియో, అవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫొటోలు, 100 పదాలతో రాసి ఆసక్తిగల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్‌నంబరు 9100678543 కు పంపాలన్నారు. వృత్తి, ఊరు పేరు, జిల్లా వివరాలతో ఇగస్టు 5లోగా పంపించాలన్నారు. కార్యక్రమంలో అర్డీఓ సదానందం, ఈడీఎం అనంద్, మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ అవిష్కరిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తదితరులు

# నర్సాపూర్ ప్రజలకు రైలు కూత వినిపిస్తా

**మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**నర్సాపూర్, జూలై 8, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి రుణపడి ఉంటానిని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఓటర్ మహాశయలకు కృతజ్ఞత సభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా మెదక్ ఎంపి రఘునందన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యునిగా గెలిపించిన ఓటరు మహాశయలకు కృతజ్ఞలు తెలియజేశారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు ఓడిపోవడం ఖాయమని వ్యంగ్యంగా మాట్లాడినవారికి తనను మెదక్ ఎంపిగా విజయం సాధించినందులకు వారికి చెంపపెట్టు అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి 6 మంది ఎమ్మెల్యేలు ఉన్నా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉన్న ఒక ఎమ్మెల్యే ఉన్నా ఈ రెండు పార్టీలు డబ్బులు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసినా బిజెపి అభర్థి రగునందన్‌రావును పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు స్వచ్చందంగా ఓట్లువేసి గెలిపించం అభినందనీయమన్నారు. ఈ ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ప్రధాన మంత్రి మోడి ఆధ్వర్యంలో మెదక్‌పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అబివృద్ధిచేసి నర్సాపూర్‌కు కూత వినిపించే విధంగా రైలును మంజూరు చేస్తానన్నారు. కాగా గతంలో నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపికి ఎమ్మెల్యే ఎన్నికల్లో కేవలం 25 వందల ఓట్లు రాగా ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మురళీయాదవ్‌కు 22వేల పైచిలుకు ఓట్లు వచ్చాయన్నారు. కాగా ఎంపి ఎన్నికల్లో బిజెపి మరింత పుంజుకొని నర్సాపూర్‌లో 51 వేల పైచిలుకు వచ్చాయన్నారు. కాగా కాంగ్రెస్ కు 54 వేల ఓట్లు వచ్చాయని తెలిపారు. దీంతో నర్సాపూర్ నియోజకవర్గంతో పాటు మెదక్ నియోజకవర్గ పరిధిలో బిజెపి ఎంతో బలం పుంజుకుందన్నారు. దీంతో మెదక్ పార్లమెంట్ ఎంపి తనను గెలిపించుకున్నారని అన్నారు. ఈ గెలుపునకు బిజెపి నాయకులు, భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జులు, కార్యకర్తలు కృషి పటుట్టల ఎంతో ఉందని వారిని అభినందించారు. ఆందరి కృషివల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు విశేషంగా గెలుపునకు కృషిచేసిన నాయకులకు సర్పంచ్‌లుగా, ఎంపిటీసిలుగా గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతం అయిందని, వచ్చేసారి రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్న ఆశాభావాన్ని రఘునందన్‌రావు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బిజెపి నాయకులు కార్యకర్తలు రఘునందన్‌రావును శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ హెచ్‌వి రమణారావు, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్, రఘువీరారెడ్డి, కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, ఎరుకలి యాదగిరి, సురేశ్ వాల్దాస్ మల్లేస్‌గౌడ్, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు నీలి నాగేశ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బోర్‌వెల్ రామ్‌రెడ్డి, చంద్రయ్య ఎద్దు రమేశ్, ఆశన్నగారి దేవేందర్‌యాదవ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

## సిద్దిపేట వాసవీ యూత్ క్లబ్‌కు స్టార్ క్లబ్ అవార్డు

**సిద్దిపేట రూరల్, జూలై 8, ప్రభాతవార్త :** ఒంగోల్‌లో ఆదివారం నిర్వహించిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్‌లో సిద్దిపేట వాసవీ యూత్ క్లబ్‌కు సాయి ఐటిఎ కన్వెన్షన్‌లో స్టార్ క్లబ్ అవార్డును వాసవీక్లబ్ ఇటర్నేషనల్ అధ్యక్షులు అర్ రవిచంద్రన్ చేతుల మీదుగా హరికిరణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ సిద్దిపేట వాసవీ యూత్‌క్లబ్ పలు సేవ కార్యక్రమాలు చేపట్టి స్టార్ క్లబ్ అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కుల, మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు చేపట్టి ఇంటర్నేషనల్‌లో అవార్డులు సాధించాలన్నారు. కార్యక్రమంలో వి.105 గవర్నర్ భానూరి నర్సింలు, క్యాబినెట్ కోశాధికారి మనోజ్ పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న హరికిరణ్



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహశీల్దార్ గఫార్ మియా

## ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

**కొల్చారం, జూలై 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 5 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ గఫార్ మియా తెలిపారు. ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు రావడం జరిగిందని, ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో సిబ్బందికి 10 నెలల నుంచి బకాయిపడ్డా వేతనాలు వెంటనే చెల్లించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధామవుతామని సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్‌లు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటియూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 499 గ్రామ పంచాయతీలలో 2500 మంది కార్మికులు పని చేస్తున్నారని పది నెలల నుంచి జీతాలు పెండింగ్‌లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి రూ.5 లక్షల బీమా అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులుగా దళిత వర్గానికి చెందిన వారే పని చేస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు పెండింగ్‌లోఉన్న జీతాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఐటియూ నాయకులు, పంచాయతీ కార్మికుల సంఘం ప్రతినిధులు, కార్మికులు తునికి మహేష్, బాలనర్సయ్య, దాసరి ప్రశాంత్, కొమురయ్య, రాజనర్సు, శంకరయ్య, రాజమల్లు, మల్లయ్య, సమ్మయ్య, నరసింహులు, రవీందర్, కనకయ్య, ఎల్లయ్య, బాబురావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి అందించారు. వినతి పత్రంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు.




కలెక్టరేట్ ఎదుట అందోళన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



వెల్దుర్తిలో బోనాల ఊరేగింపు దృశ్యం

### నల్లపోచమ్మ, ముత్యామ్మ దేవతలకు

## ఘనంగా బోనాల ఊరేగింపు

**వెల్దుర్తి, జూలై 8 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ఆషాఢ మాసంలో బోనాల ఉత్సవాన్ని వెల్దుర్తిలోని నల్లపోచమ్మ, ముత్యామ్మ దేవతలకు గౌడ కులస్తుల భారీగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాన్ని ప్రతి ఏటా బోనాల ఊరేగింపును నిర్వహిస్తారు. అందులో భాగంగా సోమవారం వెల్దుర్తిలోని కుడిచెరువు కట్టపై వెలసిన శ్రీ నల్లపోచమ్మ, ముత్యాలమ్మలకు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా బయలుదేరి బోనాలను ఊరేగించారు. ఉదయం ఒడి బియ్యం సమర్పించిన మహిళలు సాయంత్రం వేళ భారీగా బోనాలతో ఊరేగించారు. రేణుక ఎల్లమ్మ ఉత్సవంలో భాగంగా మొదటి రోజు గ్రామంలోని నల్లపోచమ్మ, ముత్యామ్మలకు బోనాలు, మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు ఉంటుందని గౌడ కులస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

### విద్యా వలంటీర్లను నియమించి

## బదిలీ అయిన ఎస్‌జిటిలను రిలీవ్ చేయాలి

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి**

**కొల్చారం, జూలై 8 ప్రభాతవార్త:** విద్యా వలంటీర్లను నియమించి బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డిలు అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు విద్యా వలంటీర్లను నియమించి బదిలీ అయిన ఎస్జీటీలను వెంటనే రిలీవ్ చేయాలని, స్కావెంజర్లను నియమించాలన్నారు. మ్యూచువల్ బదిలీలు చేపట్టాలని, పెండింగ్ బిల్లులు మంజూరుచేయాలని, పీఎస్ హెచ్ఎం పోస్టు మంజూరు చేయాలని, నాలుగు డీఏలు మంజూరు చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని శాఖలకు ఉద్యోగులకు నెల మొదటి తేదీనే ఉద్యోగాలు చెల్లించాలని, జీవో 317 వలన ఉపాధ్యాయులు జీవితాలు అస్తవ్యస్తమైన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ జీవో బాధితుల బాధితుల సమస్యల పరిష్కారానికి ఉప సంఘం నివేదికను తెప్పించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. పాఠశాలల్లో ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మరుగు దొడ్ల నిర్మాణం చేయడం జరిగిందని, కానీ పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడం వల్ల రోజు వారి నిర్వహణ లేక విద్యార్థులు వాటిని ఉపయోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జీపీఎఫ్, మెడికల్ బిల్స్, ప్రభుత్వ భీమా బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, పీఆర్సీ ఎరియర్స్ సంవత్సర కాలం పైగా పెండింగ్‌లో ఉన్నాయని, ఉద్యోగ విరమణ చేసిన వారి బెనిఫిట్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయని, వీటన్నింటినీ పరిష్కరించాలన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని కోరారు.

## ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్‌గా సతీష్‌కుమార్

**నాగల్‌గిద్ద, జూలై 8, ప్రభాతవార్త:** మండల ఇంచార్జి డిప్యూటీ తహసీల్దార్‌గా సతీష్‌కుమార్ సోమవారం రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నారాయణఖేడ్ ఆర్‌డిఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ వచ్చారు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సతీష్‌కుమార్ ఇంచార్జి డిప్యూటీ తహసీల్దార్‌గా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్‌కు కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## కళాకారులు కష్టజీవుల పక్షాన ఉండాలి

**-ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం**



మాట్లాడుతున్న ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం

**చౌటకూరు, జూలై 8, ప్రభాతవార్త:** కళాకారులు కష్టజీవుల పక్షాన ఉండాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏ నాగభూషణం సూచించారు. ఆదివారం మండల ప్రజా నాట్య మండలి ముఖ్య కార్యకర్తలతో శివంపేటలో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగభూషణం మాట్లాడుతూ కళ ప్రజల కోసం అనే నినాదంతో ప్రజానాట్య మండలి పనిచేస్తోందన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాట కాలం నుంచి నేటి పాలకుల మోసాలను అనేక రూపాల్లో ఎండగట్టి ప్రజలను చైతన్య పరుస్తూ వస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వాలు కళాకారులను గౌరవించాలని, కళాకారులకు జీవన భృతి కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కళాకారులకు అందేలా చూడాలని వినతి చేశారు.

**మండల కమిటీ ఏర్పాటు...**

చౌటకూరు మండల ప్రజానాట్య మండలి కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షులుగా బొర్ర లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా బ్యాపురం బీరప్ప, కే నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా బి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ఏ భుజంగం, ఎం గంగారాం, కమిటి సభ్యులుగా బి మల్లేషం, బి విక్రం, కే శేఖర్, ఎం పాండురంగలను ఎన్నుకున్నారు.

## జులై 10 నుంచి స్పాట్ అడ్మిషన్‌లు

**-వెలిమెల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్**

**రామచంద్రాపురం, జూలై 8, ప్రభాతవార్త:** 7, 8వ తరగతిలో విద్యను అందుకునేందుకు స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు వెలిమెల తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ రాంప్రసాద్ తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసి 7 ఏప్రిల్2024న నిర్వహించిన అడ్మిషన్ పరీక్షకు హాజరైన విద్యార్థులు జూలై 10వ తారీఖు ఉదయం 10,30 గంటలకు విద్యార్థులు రిపోర్టు చేయవచ్చన్నారు. అడ్మిషన్ కొరకు ఎంపికైన విద్యార్థులు అడ్మిషన్ ప్రక్రీయను పూర్తి చేసేందుకు రెండు రోజుల సమయం ఇవ్వబడుతుందన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోని విద్యార్థులు అడ్మిషన్‌కు అనర్హులన్నారు.



రామచంద్రంకు పార్టీ కండువా కప్పుతున్న బండారు శ్రీకాంత్‌రావు

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**గజ్వేల్ టౌన్, జులై 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఏ.రామచంద్రం సోమవారం తెలంగాణ పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ పేదలకు భరోసా ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, గజ్వేల్ రామచంద్రారెడ్డి, మంద నర్సింలు, బోయిని రామచంద్రం, బిక్షపతి పాల్గొన్నారు.

## పొన్నాల అంగన్‌వాడీ కేంద్రాలలో గ్రోత్ మేళా



గ్రోత్ మేళాను నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూలై 8. ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం గ్రోత్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం పద్మావతి, పంచాయతీ కార్యదర్శి గీత అంగన్‌వాడీ కేంద్రంలో తల్లుల్లకు, గర్భిణీలకు, బాలింతలకు గ్రోత్ మేళాపై అవగాహన కల్పించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరోజన. లతా. లావణ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉప తహసీల్దార్‌గా రాజు పాటిల్



రాజు పాటిల్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ భాస్కర్

**నారాయణఖేడ్ టౌన్, జూలై 8, ప్రభాతవార్త:** ఉపతహసీల్దార్‌గా రాజు పాటిల్ సోమవారం రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉప తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజు పాటిల్‌ను తహసీల్దార్ భాస్కర్, రెవిన్యూ అధికారులు సుధాకర్, దినకర్, జయశీల, నబీ, కిషన్, ధరణి ఆపరేటర్ రాజు, రవి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

## పొగాకుతో అనర్ధాలు అనేకం



పొగాకుతో కలిగే అనర్ధాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణఖేడ్ టౌన్, జూలై 8, ప్రభాతవార్త:** పొగాకు సేవనంతో కలిగే అనర్థాలపై సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో పొగాకు నియంత్రణ విభాగం జిల్లా పర్యవేక్షకులు విష్ణువర్ధన్‌రెడ్డి స్థానిక పోలీసులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడి, చుట్ట, సిగరేటు, తంబాకు, జర్దా, పాన్ మసాలాలు వాడితే ఆరోగ్యాలు దెబ్బతినడం తధ్యమన్నారు. హైపర్‌టెన్సన్, నోటి క్యాన్సర్, శ్వాసకోశ, గుండె సబంధిత వ్యాధులకు గురవుతారని అందుకు పోగాకకు దూరంగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో దుమపానం చేస్తే రూపాయలు 200వందలు జరిమాన విధిస్తామని, విద్యాలయాలచుట్టూ పొగాకు ఉత్పత్తులు వక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎఐఎంఐఎంలో భారీగా చేరిన మైనార్టీ యువకులు



సదాశివపేటలో ఎఐఎంఐఎంలో చేరుతున్న మైనార్టీ యువకులు

**సదాశివపేట, జూలై 8, ప్రభాతవార్త:** పట్టణంలో ఎఐఎంఐఎం పార్టీలో మైనార్టీ యువకులు ఆదివారం పెద్ద సంఖ్యలో చేరినట్ల ఎఐఎంఐఎం అధ్యక్షులు గౌస్ పాష తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన మైనార్టీ యువకులు తమ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. హైద్రాబాద్‌లోని ఎఐఎంఐఎం చార్మినార్ మాజీ శాసన సభ్యులు పాష ఖాద్రి పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారని గౌస్ పాష పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ కేసర్ శాసన సభ ఎమ్మెల్యే మొహియోద్దిన్, నాయకులు ఆర్షద్, మోహిసిన్, అఖిల్, మోహిబ, మోహిసిన్, సాజిద్, మాజిద్, నమీయుద్దీన్, కరీం, మహమూద్, ఫయాజ్, నిజాముద్దీన్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్భారులో ఒక దరఖాస్తు

**చిన్నశంకరంపేట, జూలై 8, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్భారులో కేవలం ఒకే దరఖాస్తు అందినట్లు తహసీల్దార్ మన్నన్ తెలిపారు. మిర్జాపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ గృహ జ్యోతి పథకంలో బాగంగా విద్యుత్తు బిల్లు జీరోగా రావడంలేదని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ చందు ఉన్నారు.




తహసీల్ధార్ మన్ననుకు ప్రజాదర్భార్‌లో దరఖాస్తు ఇస్తున్న దృశ్యం



విలపిస్తున్న కొండపురం పద్మ, కూతురు , పక్కన అధికారులు బయట పడవేసిన పద్మ ఇంట్లోని సామాగ్రి

# నిలువ నీడకోసం నిరుపేద కుటుంబం అర్జీ

### అర్హతలున్నా అందని డబుల్‌బెడ్‌రూం!
### జిల్లా కలెక్టర్ మనుచౌదరికి విన్నపాలు

**(ప్రభాతవార్త: కొండపాక)**

ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు జిల్లా అధికారులైన అదుకోవాలని వేడుకుంటున్న అ అభాగ్యుల ఉదంతం వెలుగులోకి వచ్చింది. కొండపాక మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కొండపురం పద్మచంద్రం కుటుంబం తినడానికి తిండిలేక, ఉండడానికి ఇల్లులేక అవస్థలు పడుతున్న కుటుంబం. ఆ కుటుంబ యాజమాని పద్మ గత కొన్ని సంవత్సరాల క్రితం వంట చేస్తుండగా పొయ్యిలో పడి అమె శరీరం మొత్తం కాలిపోయి అమె అనారోగ్యానికి గురై నడవలేని, పచయయలేని పరిస్థితి. అమె కూతురు అరుణ మొదటి నుండి మానసిక వికలాంగురాలు కావడంతో అమె ఎలాంటి పనులు చేయలేక ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది, పద్మ భర్త చంద్రం వయస్సురీత్య అతని శరీరం సహకరించక ఎలాంటి పనులు చేయడంలేదు, అమె కుమారుడు రాజు ఇతనుసైతం మానసిక వికలాంగుడే వయస్సు పెరిగినంతగా అతని మెదడు పనిచేయదు, రాజు పని చేస్తేనే తిండి లేకుంటే అ కుటుంబం మొత్తం పస్తులుండడమే. ప్రధాన అధారంగా ఉన్న అంత్యోదయ కార్డును సైతం తొలగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అ గ్రామంలో 60 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించింది. అట్టి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించడానికి తయారు చేసిన ప్రతి జాతాలో కొండపూరం పద్మ పేరు ముందు ఉండేది. నిరుపేదల కోసం నిర్మించిన ఇండ్లల్లో 41 డబుల్ బెడ్ రూంలను ముందుగా పంపిణీ చేశారు. అందులో కొండపూరం పద్మ కుటుంభానికి ఇల్లు మంజూరి కాకపోవడంతో గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేశారు. పద్మతో అప్పుడు కొంతమంది ప్రజాప్రతి నిధులు, నాయకులు నీకు తప్పకుండా మిగిలి ఉన్న 19 ఇండ్లల్లో మొదటి ఇల్లు నీకే ఇస్తాం, ఇప్పి స్తామంటు హామిలు ఇచ్చారు. నీకు రాకపోతే ఇంకేవ్వకి వస్తుందంటు నీతి వాఖ్యాలు వల్లించారు. ఖాళీగా ఉన్న ఒ డబుల్ బెడ్ రూం ఇంట్లో నివసి స్తుంటే రెవెన్యూ అధికారులు 19ఇండ్లల్లో ఉంటున్న వారందరిని గత 15 రోజుల క్రితం పోలీసుల సహాయంతో ఖాళీ చేయించి ఇండ్లల్లోని సామాగ్రిని మొత్తం రోడ్డుపై పడవేశారు.

ఎలాంటి జీవనాధారం లేని అ నిరుపేద కుటుంబం రోడ్డున పడింది. మొదటి నుండి డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల జాబితాను తయారు చేసిన ప్రతిసారి అమె పేరు ముందుగానే ఉండి ఇండ్ల పంపిణీలో మాత్రం ఇల్లు రాకపోవడం వెనుక ఉన్న మతలబు ఎమిటని గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటునారు. ఇప్పటి కైన కొండపూరం పద్మ కుటుంబం ధీన పరిస్థితిని గమనించి జిల్లా కలెక్టర్ మను చౌదరి అ కుటుంభానికి డబుల్ బెడ్ రూం కేటాయించి అందుకోవాల్సిన అవసం ఎంతైన ఉంది.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీను

## అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మొద్దు
### చేర్యాల సిఐ శ్రీను

**కొమురవెల్లి, జూలై 8, ప్రభాతవార్త :** అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్,మాటలు నమ్మొద్దని..సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. కొమురవెల్లి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణ, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్స్, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మహిళల భద్రత మా కర్తవ్యమన్నారు. దేశంలో అమలవుతున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నార. ప్రతి ఒక్కరూ చదవుపై దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్‌కు బంగారు బాటలు పడుతాయన్నారు. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయన్నారు. మహిళల రక్షణకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందన్నారు. మహిళలకు, విద్యార్థులకు ఎద్దైనా సమస్య వస్తే వెంటనే షీ టీమ్ వాట్సాప్ నంబరు 8712667343, 8712667435, హైదారాబాద్ ఉమెన్ సేఫ్టీవింగ్ నంబరు 9440700906 ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజుగౌడ్, స్కూల్ ప్రిన్సిపాల్ నీరజ, పోలీసు సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి,కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత ఆలయంలో భక్తుల పూజలు

**జహీరాబాద్, జూలై 8, ప్రభాతవార్త:** పట్టణంలోని నాగదేవత రాహు కేతువు ఆలయంలో అస్లెక్షిత నక్షత్రం పర్వదినాన్ని పురష్కరించుకుని సోమవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గిరీష్ మహారాజ్ పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి వీరేశం దంపతులు, పొట్టుపల్లి శ్రీనివాస్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి బాధ్యులు అల్లాడి కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహారెడ్డి, కల్వ మోహన్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**నర్సాపూర్ రూరల్, జూలై 8,ప్రభాతవార్త:** మండల పరిధి రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో మాజీ ఉప సర్పంచి అశోక్ గౌడ్ పాల్గోన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిభిరం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దీనిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరం ఉన్న వారికి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల, సుప్రియ, దేవి, ఆశావర్కర్ జ్యోతి గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ఘనంగా వనమహోత్సవం

**మేడ్చల్, జూలై 8. ప్రభాతవార్త :** వన మహోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలో విద్యార్థులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పివి, లక్ష్మమ్మ పాఠశాలల విద్యార్థులు పట్టణం లో అవగాహన ర్యాలీ నిర్వహించి పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి కుమార్‌యాదవ్, సంతోష్ గౌడ్, పాఠశాల యాజమాన్య సభ్యులు రామేశ్వర్ రెడ్డి, నర్సింహగౌడ్, అంజనేయులు, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**అల్లాదుర్గం, జూలై 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళుతున్న ఉపాధ్యాయులు (ప్రవీణ్‌కుమార్, నరేందర్, అశోక్, స్వామి, హన్మయ్య, సత్యనారాయణ, ఎజాజోద్దిన్)లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయగౌడ్, ఉపాధ్యాయ బృంధం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా పాఠశాలకు బదిలీపై, పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులను (పిచ్చయ్య, రాజేశ్వర్, క్రిష్ణ, స్వప్న, వీరప్ప)లను ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలనర్సమ్మ, మాజీ సర్పంచ్ రాణి నర్సింలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, అర్జున్, పాఠశాల సిబ్బంది సత్తయ్య, ముంతాజ్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంకర క్రషర్‌లను తనిఖీ చేసిన పిసిబి అధికారులు



కంకర క్రషర్‌లను తనిఖీ చేస్తున్న పీసిబి అధికారులు

**పటాన్‌చెరు, జూలై 8,ప్రభాతవార్త:** జిన్నారం మండలం మాదారం గ్రామ పరిధిలోని కంకర క్రషర్ల నిలుపుదల కోసం ఇటీవలే ఆ గ్రామ ప్రజలు పిసిబి అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ నేపథ్యంలో సోమవారం పిసిబి అధికారులు సంబంధిత కంకర క్రషర్ల క్వారిలో తనిఖీ నిర్వహించారు. పూర్తి నివేదిక అనంతరం నిబంధనలను ఉల్లంఘించిన క్వారీలకు నోటీసులను అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిబి అధికారులు అజయ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు పలువురు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం రాత్రి వెల్జాల్ గ్రామానికి చెందిన తూర్పాటి వెంకటమ్మ మృతి చెందారు. సోమవారం అదే గ్రామానికి చెందిన గన్నోజు మణెమ్మ మృతి చెందింది. మృతుల కుటుంబ సభ్యులను తలకొండపల్లి మాజీ ఎంపిపి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి వెంకటమ్మ కుటుంబ సభ్యులకు 3000 మణెమ్మ కుటుంబ సభ్యులకు 4000 రూపాలయల ఆర్థిక సాయం అందజేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి 3000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ముజఫర్ రెహ్మాన్ గణేష్ యాదయ్య అజిత్ పాండు లక్ష్మణ్ జాఫర్ అభిలాష్ గౌడ్ కృష్ణయ్య పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనం వెదజల్లే పద్ధతితో రైతులకు అధిక లాభం

**మర్కుక్, జూలై 8 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో వెద సాగు పద్ధతిలో సాగు చేసిన వరి పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో విత్తనం వెదజల్లే పద్ధతితో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని, నారుమడి పద్ధతిలో ఎకరానికి 25 నుండి 30 కేజీల విత్తనాలు అవసరముంటుందన్నారు. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందని, నారుమడికి రూ.2వేలు, వరి నాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ.6వేల ఖర్చు అవుతుందన్నారు. వెదజల్లే పద్ధతిలో ఎకరానికి 8 నుండి 10 కిలోల విత్తనం సరిపోతుందని, కూలీల ఖర్చు అవసరం ఉండదన్నారు. వరిలో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తుందని, నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఈనిన తరువాత తెల్ల కంకులు బయటకు వస్తాయని, ఆలస్యంగా లేక ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వల్ల కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలమన్నారు. కావున రైతులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోల గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోల గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు.



వెద పద్ధతి వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

అంకురం నుండి చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్‌సి 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రజినీకాంత్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ పూలమాలవేసి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**గజ్వేల్, జూలై 8 (ప్రభాతవార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్‌లు పేర్కొన్నారు. సోమవారం దివంగత వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. ఆయన బాటలోనే రేవంత్‌రెడ్డి రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ తీసుకువచ్చిన పథకాలు కనీవినీ ఎరుగని రీతిలో ఉన్నాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దశదిశ మార్చిన ఘనత ఆయనదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజుగామ శివారెడ్డి, వాహిద్, సత్యం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షరీఫ్, గంగిశెట్టి రాజు, గుండు లక్ష్మణ్, పెర్క నాగరాజు, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు శివులు, జగ్గయ్యగారి శేఖర్, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, శ్రావణ్‌కుమార్, మోచి ప్రభాకర్, అంజాగౌడ్, శ్రీగిరిపల్లి కుమార్, జహీర్, నక్క రేగొండ, జాకీర్, జిల్ల మల్లేశం, వెంకట్‌గౌడ్, రాజు, భద్రయ్య, అక్కారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజ్ఞాపూర్‌లో...**



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జులై 8 (ప్రభాతవార్త):** డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్, గజ్వేల్ మండల అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుడు కొనమైన కన్నాయాదవ్, మండల ఉపాధ్యక్షుడు అక్కారం రాజు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవులపల్లి అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**మాసాయిపేటలో...**



వైఎస్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌నేతలు

**వెల్దుర్తి, జూలై8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సిద్ధిరాములుగౌడ్‌ల ఆధ్వర్యంలో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, గ్రామ మాజీ ఉప సర్పంచి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేఖాగౌడ్‌కు సన్మానం




రేఖాగౌడ్‌ను సన్మానించిన దృశ్యం

**గజ్వేల్ టౌన్, జులై 8 (ప్రభాతవార్త):** గౌడ సంఘం మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన బాలగోని రేఖాగౌడ్‌ను సోమవారం తన నివాసంలో మహిళా నాయకురాలు కంకణాల నిర్మల ఆధ్వర్యంలో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, రేఖాగౌడ్‌కు ఉన్నత పదవిలభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రేఖాగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గౌడ సంఘం మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గౌడ సమాజం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. గౌడ సమాజం సంఘటితంతోనే మన హక్కులు సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ మధు, గుర్రం గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యర్థ జలాలను కట్టడి చేయండి
## పర్యావరణాన్ని రక్షించండి

**పటాన్‌చెరు, జూలై 8, ప్రభాతవార్త:** వ్యర్థ జలాలను కట్టడి చేసి పర్యావరణాన్ని రక్షించాలని కాజిపల్లి జెఎసి అధ్యక్షులు దండ్రై రమాకాంత్ అన్నారు. కాజిపల్లి పరిశ్రమల కారణంగా కాలువల మార్గాన విడుదలయ్యే వ్యర్థాలను కట్టడి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్మగారాల నుండి విడుదలయ్యే అక్రమ జల మార్గాల పర్యావరణ వ్యవస్థలు మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని అన్నారు. వ్యర్థ పదార్థాలలోని రసాయనాలు విషపదార్థాలు నదులు, సరస్సులు మహాసముద్రాలను కలుషితం చేస్తాయన్నారు. వ్యర్థాలు మట్టిలోకి ప్రవేశించడం ద్వారా మొక్కల పెరుగుదలను ప్రభావితం చేస్తాయన్నారు. అలాగే వ్యర్థాలను వన్య ప్రాణులు కూడ హాని కలిగిస్తున్నాయని అన్నారు. ఈ వ్యర్థాలను అధికారులు స్పందించి క్రమం తప్పకుండా తనిఖీలు పర్యవేక్షణ నిర్వహించి కట్టడి చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోజేఎసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**పాపన్నపేట, జూలై 8, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత అలయాభివృద్ధికి కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. ఎంపిగా విజయం సాధింగాక మొదటసారి ఎంపి రఘునందన్‌రావు ఏడుపాయలకు చేరుకోగా అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎంపి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రఘునందన్‌రావుకు ఆశీర్వచనాలుచేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వాసి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆలయాభివృద్ధిని విస్మరించారని బాధగా ఉందన్నారు. ఆలయానికి లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత నిర్మాణాలు కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1999లో ఆలె నరేంద్ర ఎంపిగా ఎన్నికైన వెంటనే ఏడుపాయలకు తాగునీటి వసతి ఏర్పాటు చేయడమే కాకుండా ఆలయ అభివృద్ధికి కృషిచేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్‌దర్శన్ పథకం కింద ఆలయ అభివృద్ధికి కృషి సల్పుతామన్నారు. ఆలయాభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆలయ ఇఒకు సూచించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిణీత, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు నందారెడ్డి, నరేష్, పెంటయ్య, ఆమాన్యుయేల్, భాగేష్, నరేష్ పాల్గొన్నారు.



వనదుర్గామాతను దర్శించుకుంటున్న బిజెపి మెదక్ ఎంపి రఘునందన్‌రావు



టేక్మాల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేస్తున్న విద్యాధికారి

## పాఠశాలల్లో ఎంఇవో ఆకస్మిక తనిఖీ

**టేక్మాల్, జూలై 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి, కాద్లూర్, సాలోజిపల్లి, టేక్మాల్ ప్రాథమిక పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి నీలకంఠం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల రికార్డులను తనిఖీ చేశారు అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు విద్యా బోధన అర్థం అయ్యే తీరులో బోధించాలని సూచించారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్దితే ఉన్నత స్థాయిలో ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు.

## సాగు భూములకే రైతుబంధు ఇవ్వాలి



మాట్లాడుతున్న రైతు సమాఖ్య అధ్యక్షులు పృథ్వీరాజ్

**సదాశివపేట, జూలై 8, ప్రభాతవార్త:** సాగులో ఉన్న భూములకే రైతు బంధును అందించాలని తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు టి.పృథ్వీరాజ్ సూచించారు. ఆదివారం రైతు సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులతో పృథ్వీరాజ్ రైతు సమాఖ్య బాధ్యులతో కలిసి మాట్లాడుతూ సాగులో ఉన్న 20వేల ఎకరాలు వరకు ప్రభుత్వం రైతు బంధును అందించాలన్నారు. రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించాలన్నారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య బాధ్యులు, రైతులు శంకర్, శివయ్య, శ్రీశైలం, మల్లేశం, శేఖర్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్‌లో బస్తీ దర్శన్



శ్రీనివాస్ నగర్‌లో బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూలై 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో సోమవారం బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జలమండలి మేనేజర్ జనార్ధన్, జిహెచ్ఎంసి ఎంజనీరింగ్ ఏఈ ప్రభు, శానిటేషన్ సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నూతనంగా వేసిన డ్రైనేజి పైప్‌లైన్ సక్రమంగా పనిచేయడం లేదని, దీంతో ఇండ్లలోకి మురికినీరు వస్తోందని కాలనీ వాసులు పేర్కొనడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రానున్న బోనాల పండగ లోపు సిసి రోడ్డు నిర్మిస్తామని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ చేశారు. కార్యక్రమంలో సిఎం మల్లేష్, ధర్మపురి శ్రీనివాస్ గౌడ్, నాగులు గౌడ్, ప్రొద్దుటూరు లక్ష్మణ్, నందు, సునీల్,అశ్విని, విజయలక్ష్మి, ఎల్వర్తి మల్లేష్, బంటు నర్సింహ, కృష్ణ గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీజగన్నాథ రథయాత్ర

**రామచంద్రాపురం, జూలై 8, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ ఓల్డ్ ఎంఐజి కాలనీలో కొలువున్న ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సతీమణి శ్యామల, కార్పొరేటర్ సింధుఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథాన్ని ఎమ్మెల్యే సతీమణి, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి లాగి యాత్రను ప్రారంభించారు.

## సిసికెమెరాల ఏర్పాటుకు వ్యాపారులు సహకరించాలి



సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న తొగుట సీఐ, ఎస్ఐ

**కొండపాక, జూలై 8, ప్రభాతవార్త :** సీసీ కెమెరాల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో నేను సైతం కార్యక్రమంలో భాగంగా చేర్యాల ఎక్స్ రోడ్ హోటల్ యజమాని ఎల్లాగౌడ్ సహకారంతో దుద్దెడ ఎక్స్‌రోడ్డు నలుమూలల చౌరస్తాలో 5 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని ఏ చిన్న సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చునని సీసీ కెమెరాలు భద్రతను కల్పిస్తాయన్నారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఎల్లాగౌడ్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుకునూర్‌పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దశంకరంపేట, జూలై 8 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ గ్రేసీబాయి సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ధరణిలో నెలకొన్న సమస్యలపై రైతులు దరఖాస్తులను కార్యాలయంలో అందించాలని, వాటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.



ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహశీల్దార్ గ్రేసీబాయి

## మావోయిస్టు నేతను వెంటనే విడుదల చేయాలి

**ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌నాయక్**

**హుస్నాబాద్, జూలై 8, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని పాత మార్కెట్ వద్ద సొంత ఇంట్లో ఉన్న సీనియర్ సిటీజన్, మావోయిస్టు నేత హుస్సేన్‌ను సోమవారం ఉదయం తెల్లవారు జామున పోలీసులు మఫ్టీలో దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేశారని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు సంతోష్‌నాయక్ అన్నారు. ఈ అరెస్టు అప్రజాస్వామికం అని ఆయన చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సైతం చేస్తుందని విమర్శించారు. అరెస్టు చేసిన హుస్సేన్‌ను పోలీసులు వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో కోర్టులో హాజరుపరచాలని డిమాండ్‌చేశారు.కాదని హుస్సేన్‌కు అపాయం తలపెట్టి నట్లు తెలిసినా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. హుస్సేన్‌కు హాని జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వమే వహించాల్సి వస్తుందన్నారు.

## రంగంపేటలో తైబజార్ వేలంపాట

**-1 లక్షా 47 వేల రూపాయలకు దక్కించుకున్న జోగయ్య**



తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, జూలై 8 ప్రభాతవార్త:** మండలపరిధిలోని రంగంపేట గ్రామంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి తైబజార్ వేలంపాటను సోమవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేకాధికారి, తహశీల్దార్ గఫార్ మియా సమక్షంలో పంచాయితీ కార్యదర్శి నగేష్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన మద్దెల చంద్రశేఖర్, రాజాగౌడ్, బొద్దుల జోగయ్యలు వేలంపాటలో పాల్గొన్నారు. బొద్దుల జోగయ్య 1 లక్షా 47 వేల రూపాయలకు వేలంపాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, తహశీల్దార్ గఫార్ మియా, పంచాయితీ కార్యదర్శి నగేష్‌లు మాట్లాడుతూ తై బజార్ వేలంపాటల పాల్గొని సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్య, కారోబార్ వంశీ, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 11న కొల్చారం తైబజార్ వేలంపాట

**కొల్చారం, జూలై 8 ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన కొల్చారం గ్రామ తైబజారన వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీన నిర్వహించాల్సిన తైబజార్ వేలంపాట అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు వివరించారు. ఆసక్తి గలవారు ఈ వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

### వైఎస్. రాజశేఖర్‌రెడ్డికి నివాళులు

**అమీన్‌పూర్, జూలై 8 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీరంగూడ కమాన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం పొందిన ప్రజల నాయకులు స్వర్గీయ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మర్చిపోలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మున్న, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మున్సిపల్ జనరల్ సెక్రటరీలు రమేష్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విజయ్, సతీష్, ఎల్లయ్య, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మీకాంత్, మల్లేష్ యాదవ్, వెంకట్, సుక్కారెడ్డి, భిక్షపతి, రామచందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కృష్ణ, అప్పారావు, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్, మల్లేష్, గోవిందు, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



రాజశేఖర్‌రెడ్డికి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



ఏడీఏ నూత్దన్‌కుమార్‌కు సన్మానిస్తున్న మండల ఫర్టిలైజర్ల డీలర్లు

## మండల స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం

**కంగ్టి, జూలై 8 ప్రభాతవార్త:** మండల స్పెషల్‌ఆఫీసర్‌గా ప్రభుత్వం ఏడీఏ నూతన్‌కుమార్‌ను నియమించింది. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ల డీలర్లు సోమవారం స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ శాఖ అధికారి ఏడీఏ నూతన్‌కుమార్‌కు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన్‌కుమార్ మాట్లాడుతూ తనను ప్రభుత్వం ఇటీవల మండల స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడంతో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. సన్మానించిన వారిలో పర్టిలైజర్ల డీలర్లు రమేష్‌సేట్ అధ్యక్షులు, సంగప్ప, దారం వెంకన్న, నర్సా రెడ్డి, బస్వరాజ్,శ్యామ్, రమేష్, విజయ్‌కుమార్, ఆకాష్, ఉదయ్,ఆకాష్, భవాని, దత్తు పాటిల్, శ్రీనివాస్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎంపిహెచ్ఈవో మదన్‌మోహన్**

**కొల్చారం, జూలై 8 ప్రభాతవార్త:** వానాకాలం సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీహెచ్ఈవో మదన్‌మోహన్ అన్నారు. సోమవారం కొల్చారం గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మదన్‌మోహన్ మాట్లాడుతూ మురికి కాలువలు, నీటినిల్వ ప్రదేశాలను శుభ్రంగా ఉంచేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేయాలన్నారు. ఆరుబయట నీటిని నిల్వ చేయడం, ఇంటి పరిసరాలను శుభ్రంగా లేకపోతే దోమలు ప్రబలి మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. పొగతాగే వారిని, దయాబెటిక్, టీబీ మందులు వాడుతున్నవారిని గుర్తించి ఈ నెలాఖరు వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా బీసీజీ టీకా వేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు గ్రామంలో పర్యటించి ఆరుబయట నీటిని నిల్వ చేసిన వాటిని పారబోశారు. ఈ సదస్సులో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, పీహెచ్ఎన్ ఏసుమమని, ఏఎన్ఎం ఉషాశ్రీ, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలో విద్యార్థులకు తప్పని పాట్లు

**-బస్సును పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌కు వినతి**

**పుల్కల్, జూలై 8, ప్రభాతవార్త:** మంత్రి దామోదర్ రజనర్సింహ సొంత మండలంలోని ప్రజలు, విద్యార్థులు నిత్యం పాట్లు పడుతున్నారు. మండల పరిధిలోని పోచారం, బస్వాపూర్, ఇటిక్యాల గ్రామాల నుంచి జోగిపేట పట్టణానికి అనునిత్యం విద్యాను ఆర్జించేందు 100 మందికిపైగా విద్యాసంస్థలకు వెళుతూ ఉంటారు. విద్యార్థుల సౌకర్యార్థం గతంలో ఉదయం 8 గంటలకు, సాయంత్రం 4 గంటలకు, రాత్రి 8గంటలకు బస్సులను నడిపేవారు. రెండు మాసాల క్రితం సదరు బస్సులను రద్దు చేయడంతో విద్యార్థులు విద్యాలయాలకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడుతూ వస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు అవసరాల నిమిత్తం నిత్యం జోగిపేట పట్టణానికి వెళ్లి రావాల్సి ఉంటుంది. బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రమాదం అని తెలిసినా ప్రయివేటు వాహనాలపై ప్రయాణించకతప్పడం లేదని బస్వాపూర్ మాజీ సర్పంచ్ విష్టయ్య విచారం వ్యక్తం చేశారు. వినతి పత్రం అందుకున్న సంగారెడ్డి డిపో మేనేజర్ ఆయా రూట్లలో రోడ్డు సౌకర్యాం సక్రమంగా లేకపోవడంతోనే బస్సులను రద్దు చేశామని చెప్పారన్నారు. రోడ్లను మరమ్మత్తులు విష్టయ్య సూచించడంతో రోడ్డు బాగుపడితే బస్సులను పునరుద్దరిస్తామని డిపో మేనేజర్ హామి చేశారన్నారు.

**మంత్రి గారు రోడ్డును బాగుచేయించండి...**

బస్సులను పునరుద్దరించేందుకు రోడ్లకు మరమ్మతులు చేయించాలని విద్యార్థులు, ప్రజలు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహకు వినతి చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



సంగారెడ్డి ఆర్టీడి డిఓ మేనేజర్‌కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

# టెండర్లు రద్దు చేయాలంటూ చిరువ్యాపారుల ఆందోళన

**సంగారెడ్డి టౌన్, జూలై 8, ప్రభాతవార్త:** సంగారెడ్డి డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న టెండర్ల ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఆర్టీసి రీజినల్ మేనేజర్(ఆర్ఎం) కార్యాలయం ఎదుట చిరు వ్యాపారులు ఆందోళనకు పూనుకున్నారు. కార్యాలయం ముందు చిరు వ్యాపారులు బైఠాయించి, ఆర్టీసికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ టెండర్ ప్రక్రియను నిలిపి వేయాలని ధర్నకు పూనుకున్నారు. చిరు వ్యాపారులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి తోపాజి అనంతకిషన్, కూన సంతోష్, కిరణ్‌గౌడ్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వినతి పత్రం అందుకునేందుకు ఆర్ఎం కార్యాలయం బయటకు రాకపోవడాన్ని వ్యాపారులు అసహనం వ్యక్తం చేశారు. వినతి పత్రాలు అందుకోలేని అధికారులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తోపాజి అనంతకిషన్, కూన సంతోష్, కిరణ్‌గౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఆర్ఎంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని కోరారు. ఆర్ఎం బయటకు రాకపోవడంతో చిరువ్యాపారులు వినతిపత్రాన్ని ఆర్ఎం కార్యాలయ తలుపులకు అంటించారు.గత 4 దశాబ్దాలుగా తాము వ్యాపారాలను ఇక్కడే చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వ్యాపారులు పేర్కొన్నారు. టెండర్లు వేస్తే తమ బతుకులు రోడ్డుపాలవుతాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. టెండర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యాపారులు డిమాండ్ చేశారు కార్యక్రమంలో జార్జ్, కసిని రాజు, భిక్షపతి, నవాజ్, లక్ష్మణ్, సోహెల్ రాజు, ఇమ్రాన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో ఆర్టీసి ఆర్ఎం కార్యాలయం ఎదుట నిరసనకు దిగిన చిరు వ్యాపారులు

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**కంది, జూలై 8, ప్రభాతవార్త:** మండలంలోని ఎద్దుమైలారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంత వరకు విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయులను ప్రకాష్, రెబ్కా, శ్రీలక్ష్మి, రీనా, హన్మయ్య, ప్రశాంత్‌లను గ్రామస్థులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, శైలజ, రిమేలమ్మ, విజయమ్మ, నర్సింలు, సరస్వతి, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సదాశివపేట, జూలై 8, ప్రభాతవార్త:** రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో ఉచిత కంటివైద్యశిబిరాన్ని నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బోడపల్లి శంకరప్ప ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మెడివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో కంటి పరీక్షలు చేశారు. శిబిరానికి చేరుకున్న 50 మందికి కంటి పరీక్షలు, 6గురికి శాస్త్ర చికిత్సకు హైద్రాబద్ మెడివిజన్ ఆసుపత్రికి తరలించనున్నట్లు డాక్టర రేనా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రేనా మాట్లాడుతూ కంటి చూపు తగ్గిన వారి కండ్లల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి కంటి అద్దాలు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో మెడివిన్ ఆస్పత్రి ఆర్గనైజర్ ఖలీల్, వర్మ, టెక్నిషియన్ యాదగిరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి కోట రుక్మాజి, ప్రధాన కార్యదర్శి టి పండరి, ఉపాధ్యక్షులు అశోక్‌కుమార్, అంబయ్య, సత్యనారాయణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి

**పాపన్నపేట, జూలై 8, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ చేసిన హామీలను వెంటనే అమలుచేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులు సిద్దిరాములు, పార్టీ మండల అధ్యక్షులు రాములులు అన్నారు. సోమవారం పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్‌బాబుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాములు, సిద్దిరాములులు మాట్లాడుతూ 2 లక్షల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా ఎకరాకు 15వేల రూపాయలను, 500 బోనస్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిష్టయ్య, ఆమానియల్, విఠల్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**సదాశివపేట, జూలై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, రాజశేఖర్‌రెడ్డి సహకారంతో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ఎనలేని కృషి చేశానని గుర్తు చేసుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే మెదక్ రైల్వే లైన్‌కు అంకురార్పణ జరిగిందని, లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సగం డబ్బులు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రాజీవ్ నగర్ బాట పేరుతో అనేక ప్రాంతాలకు మంచి నీరు సరఫరా చేసి ప్రజలు గొంతులు తడిపామన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్ రూరల్, జూలై 8, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, బలహీనవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానుభావుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు. సోమవారం రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ నేటి యువత ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మరవిందర్,కౌన్సిలర్లు భూక్య సరోజన,వల్లపు రాజు,పున్న లావణ్యసదితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేట...**

బలహీనవర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం అక్కన్నపేటలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ముత్యాల సంజీవరెడ్డి,బద్దం రాజిరెడ్డితో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**



వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, జూలై8 ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయిని మధు అన్నారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, సంగమేశ్వర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గంగారెడ్డి, గోవింద్‌రావు, మాజీ ఎంపీటీసీ సుభాష్‌గౌడ్, వసీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భానుగౌడ్, జహంగీర్, విఠల్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రావు, సాయిలు, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను కలిసిన నగర వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు

**రామచంద్రాపురం, జూలై 8, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు ఆదివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అసోసియేష్ అధ్యక్షులుగా మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డిలను కార్పొరేటర్ ఘనంగ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**నూతన కార్యవర్గం...**

మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట్‌రామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మాణిక్యరెడ్డి, రమేష్, బాబు, జలముల బాలరాజు, అంజయ్య, కృష్ణ, వీరిశెట్టి, సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, రాజేశ్వర్, నాగభూషణం, లింగం, శ్రీధర్, వసీం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న**

**హుస్నాబాద్‌టౌన్, జూలై 8, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ కనీసన ఒక్క మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.సోమవారం పట్టణంలోని 10వ వార్డు లోగల జిఆర్ గార్డెన్‌లో మున్సిపల్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆము ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందు రవి, కోఆప్షన్ సభ్యుఉ శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ ఇన్స్‌పెక్టర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న